# యాకోబు, పేతురు, యోహాను ద్వారా వ్రాయబడిన పత్రికలు

## ముందుమాట

"మీరు సత్యమెరుగనివారైనందున నేను వ్రాయలేదు గాని, మీరు దానిని ఎరిగియున్నందు నను, ఏ అబద్ధమును సత్యసంబంధమైనది కాదని ఎరిగియు న్నందునను మీకు వ్రాయుచున్నాను" (1 యోహాను 2:21) అని అపొస్తలుడైన పౌలు సహోదరులకు చెప్పినాడు. "అన్యదేశములయందు చెదిరియున్న పండ్రెండు గోత్రముల వారు," యేసుక్రీస్తు ద్వారా బోధింపబడిన వేదాంతములు, నీతి మరియు అభ్యాసముల యందు మరియు ఆత్మ పూర్ణులైన ఆయన అపొస్తలులయందు విశ్వాసము కలిగియు న్నారని యాకోబు తలంచియుండుటవలన, అతడు, "నా సహోదరులారా, మీ విశ్వాస మునకు కలుగు పరీక్ష ఓర్పుపుట్టించునని యెరిగి, మీరు నానావిధమైన శోధనలలో పడునప్పుడు, అది మహానందమని యెంచుకొనుడి" (యాకోబు 1:2,3) అని వ్రాసి నాడు. అతని పత్రికల యొక్క గ్రహీతలు, 2 పేతురు 1:3-9లో సంక్షేపముగా చెప్పిన శక్తివంతమైన ఆత్మీయ ఎదుగుదల ప్రణాళిక వారికి తెలుసని దానిలో వారు పాతుకు పోయారని పేతురు విశ్వసించినాడు. ఈ పత్రికల యొక్క భావమును మనము వివరించుటకు ప్రయత్నించకముందు బైబిలు విద్యార్థులు జవాబు చెప్పవలసిన ప్రశ్న: "ఈ పాఠముల వరుసలో మనము ధ్యానించుటకు ఉపక్రమించు ఈ గొప్ప పత్రము లను ఈ అపొస్తలులు, పెద్దలు ఎందుకు వ్రాసినారు?" గ్రహీతల యొక్క ఏ ఉద్దేశమును నెరవేర్చుటకు వారు వ్రాసినారు?

ప్రతి పాఠమును అభివృద్ధిచేయుటకు పత్రికలు చదువుట కొరకైన వ్యాఖ్యాన సూత్రములు అన్వయించబడినవి; కాబట్టి, వారెందుకు వ్రాసినారో గ్రంథకర్తలను చెప్పనిద్దాం. మన ప్రశ్నకు పేతురు తిన్ననైన సమాధానమును యిచ్చియున్నాడు: "ప్రియులారా, ఈ రెండవ పత్రిక మీకిప్పుడు వ్రాయుచున్నాను. పరిశుద్ధ ప్రవక్తలచేత పూర్వమందు పలుకబడిన మాటలను, ప్రభువైన రక్షకుడు మీ అపొస్తలుల ద్వారా యిచ్చిన ఆజ్ఞను మీరు జ్ఞాపకము చేసుకొనవలెను విషయమును మీకు జ్ఞాపకముచేసి, నిర్మలమైన మీ మనస్సులను రేపుచున్నాను" (2 పేతురు 3:1,2). దేవుని ఏర్పరచబడిన వారి సహవాసముపై దురాశపరులైన అబద్ధ బోధకులు దండెత్తుటను గూర్చి దేవుని ఏర్పరచబడిన వారిని హెచ్చరించిన తరువాత అతడీప్రకటన చేసినాడు. యూదా పత్రిక యొక్క గ్రహీతలకు ఇది ఇంతకు ముందే జరిగినది. "ఆయన రాకడను గూర్చిన వాగ్దానము ఏమాయెను?" (2 పేతురు 3:4) అని అడుగుతూ పేతురు అంత్య దినములలో వచ్చు నాస్తిక సందేహ వాదులను గూర్చి, తన ప్రకటనను గురించి వారికి జ్ఞాపకము చేయుటకు తన పత్రికలు వ్రాసినాడు.

"చిన్న పిల్లలారా, ప్రియులారా," అని తన మొదటి పత్రికలో సంబోధించిన వారిలో ధైర్యమును పురికొల్పుట యోహాను యొక్క గురి (1 యోహాను 2:28; 3:21; 4:17; 5:14). క్రీస్తు విరోధి సహోదరులతో సహవాసమున్నదని చెప్పికొనినాడు కాని వారు బయలు వెళ్ళినారు; అయితే వారు ఇంకా మరి కొంతమంది సభ్యులను బయటకు లాగుటకు ప్రయత్నించుచున్నారు (1 యోహాను 2:18, 19, 26). వారికి తెలిసిన దానిని గూర్చి వారికి ఇంతకు ముందున్న ధైర్యమును కోల్పోయినట్లు సంఘము కనిసిస్తుంది. తన ఉద్దేశమును గూర్చి యోహాను స్పష్టమైన ప్రకటనను కూడ చేసియున్నాడు! "దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నిత్యజీవము గలవారని తెలిసికొనునట్లు నేను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను." (1 యోహాను 5:13).

యాకోబు ఎందుకు వ్రాసినాడను దానిని గూర్చి ఎలాంటి ప్రకటన చేయలేదు; వాస్తవానికి, అతడు చాలీ చాలని జడా విడిచినాడు. ఇలాంటి సందర్భంలో, అతడు పరిచయము చేసిన అంశముపై ఆధారపడి మనము మన చారిత్రత విశ్లేషణ చేయుదు ము. అతడు అనేక అంశములను పరిచయము చేసినందున, వారు, మనము మరియు క్రైస్తవులందరూ ఎదుర్కొను అంశములు అతనికి తెలుసు, వాటిని సృజించుట యాకోబు ఉద్దేశమని మనము ముగింపునకు రావచ్చును. ఉదాహరణకు, సంఘ సభ్యులకు విశ్వాసమున్నది, అది పరిపూర్ణము చేయబడినది (యాకోబు 2:22). "మనమొకనినొకడు ప్రేమించిన యెడల దేవుడు మనయందు నిలిచియుండును; ఆయన ప్రేమ మనయందు సంపూర్ణమగును" (1 యోహాను 4:12) అని యోహాను అదే విషయమును లేవనెత్తినాడు. మరోవిధముగా, "ప్రేమ, విశ్వాసము" అను మాట లు మనమెవరమో వివరిస్తాయా లేక అవి కేవలము బైబిలు పుటలపై మాటలుగానే ఉన్నవా? విశ్వాసముతో ప్రారంభమైన మన ఆత్మీయ ఎదుగుదల కొరకు మతాచార కాలచక్ర విధానములో పేతురు దానిని మనకు తెలిపినాడు, మరియు సహోదర ప్రేమను మించి అడ్డగడియను ఎత్తినాడు, ప్రేమ తర్జుమా చేయబడిన గ్రీకు మాట అగాపే (2 పేతురు 1:5-7). ఈ ఆత్మీయ ఎదుగుదల కాలచక్రములో క్రైస్తవుని భాగ స్వామ్యము మరియు దానిలో ఎడతెగక పనిచేయుట యొక్క ఫలితము "దేవ స్వభావము" (2 పేతురు 1:4).

ఈ అధ్యయనము చేయు మనలో ప్రతి ఒక్కరి కొరకైన సవాలు, జ్ఞానమునందు, ఆత్మీయ స్థిరత్వమునందు గ్రహీతలతో పాటు ఎంత సాటివారమోతాము అను దానిపై ఆధారపడి ఉంటుంది. ఈ ముగ్గురు గొప్ప రచయితలు వారి పత్రికలలో పొందు పరచిన వేదాంతములు, మరియు నైతికతను గూర్చి వారు బాగుగా ఎరుగుదురు. పత్రికల ఉద్దేశమును నిర్వర్తించుటకు మనమెరుగవలసినదంతా వారు పొందు పరచినారు. మన సొంత ఆత్మీయ ఎదుగుదల కొరకు గ్రంథకర్త పొందుపరచిన దానిని మనము బహిర్గతము చేయవలసి ఉన్నది. పత్రికను సరిగా చదువుటకు ఒక సూత్రము, గ్రహీతలకు ఏమి తెలుసో అది మనము ఎరిగిఉండవలెను. మనము దేవుని వాక్యమును అర్థము చేసుకొనునట్లు గ్రహీతలతో ఐక్యమగుటకు మనము కొంత హోమ్‌వర్క్ చేయవలసియున్నది.